సంక్షేమ పథకాలు వివరించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

బీఆర్ఎస్ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జాజల సురేందర్ నాయకత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ ఉష గౌడ్, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, సర్పంచ్ రవీందర్ గౌడ్, నాయకులు బలరాజ్ గౌడ్ ఎరుకల సాయిలు తదితరులున్నారు.

అడ్లూర్ఎల్లారెడ్డిలో పశువుల సంత ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్


సంత ప్రారంభిస్తున్న సర్పంచ్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ పరిదిలోని పశువుల,గొర్రెల,మేకల గేదెల సంతను సర్పంచ్ పైడి జానకి ప్రారంబించారు. 44 వ జాతీయ రహదారి పక్కన ప్రతి శుక్రవారం సంత ఉంటుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా నలుమూలల నుండే కాకుండా పొరుగు జిల్లాల నుండి క్రయ విక్రయాలు వ్యాపారస్తులు నూతనంగా ప్రారంభం చేసిన సంతలో పెద్ద మొత్తంలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీపతి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ లక్ష్మీ,విడిసి చైర్మన్ నర్సింలు, సంత నిర్వహకుడు అరె హన్మంతు, పంచాయతీ కార్యదర్శి రాజు,నాయకులు ఈర్షద్, సిద్ధిరాములు, సాదిక్ అలీ రాజ లింగం, బాలరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ చేపట్టి కలెక్టరేట్‌కు తరలుతున్న ఆశా కార్యకర్తలు

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే

ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-కామారెడ్డి

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని సిబిటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. ఆశాల సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ సమస్యలు కలెక్టర్ కు విన్నవించుకుందామని వస్తున్న ఆశ వర్కర్లను ముందుగానే బారికేట్లు పెట్టి ఆపడం కరెక్ట్ కాదన్నారు. ఆశ వర్కర్లు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. కరోనా సమయంలో లక్షల జీతాలు ఉన్న డాక్టర్లతో సమానంగా కేవలం పారితోషికం మాత్రమే తీసుకొని ప్రజలకు సేవలు అందించిన ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అధికారం రాకముందు కేటీఆర్, హరీష్ రావు సమ్మెలు ధర్నాలు, రాస్తారోకోలు చేసి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు సమ్మె చేస్తున్న వారిని హేళన చేసినట్టు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మిమ్మల్ని హేళన చేసి నవ్వుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ప్రభుత్వం వెంటనే ఫిక్స్ వేతనంతో పాటు పిఎఫ్, ఎస్ఐ సౌకర్యాలు వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. అనంతరం జిల్లా డిఎమ్హెచ్ఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు ఇందిరా, జిల్లా కార్యదర్శి రాజశ్రీ, జిల్లా మండల నాయకులు మమత, పద్మ, పల్లవి, భాగ్య, లావణ్య, చంద్రిక, సుధారాణి, గంగమని, కృష్ణవేణి, విజయ, శాంతా, భాగ్యలక్ష్మి,శోభ, మణమ్మ ,మంజుల,వీరయ్య, స్వప్న, రాజనర్సు, లలిత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

మరో మానవీయకోణ పథకమే 'సీఎం బ్రేక్ ఫాస్ట్'

- నేను చదువుకున్న స్కూల్లో మంత్రి హెూదాలో ప్రారంభించడం సంతోషంగా ఉంది
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/నిజామాబాద్‌సిటీ



ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలోంచి పుట్టిన మరో మానవీయకోణ పథకమే సీఎం బ్రేక్ ఫాస్ట్ అని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ వడ్డించారు. వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. పుట్టిన బిడ్డకు కేసిఆర్ కిట్,తర్వాత అంగన్ వాడిలో ఎగ్స్, తర్వాత గురుకుల పాఠశాలలో మంచి విద్యా సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఒకప్పుడు 200 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉంటే కేసిఆర్ 1000 పైగా రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పారన్నారు. పేదవారు కూడా ప్రపంచంతో పోటీ పడేలా మంచి విద్యను అభ్యసించాలని, కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంలో బోధన ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పౌష్టిక ఆహారం అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. రోజుకు ఒక్క వెరైటీ ఇడ్లీ, పూరి, కిచిడి మెనూ ప్రకారం 27,147 పాఠశాలలోని 23 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్, జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు టిఫిన్ వడ్డిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

అల్పాహారంతో విద్యార్థులకు ప్రయోజనం

నిజామాబాద్ సిటీ : సర్కారు బడుల్లో చదువుకుంటున్న చిన్నారుల కోసం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని శుక్రవారం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావుతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అర్బన్ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్, జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యే, నగర మేయర్ తదితరులు సైతం చిన్నారులతో కలిసి సహపంక్తిలో కూర్చుని అల్పాహారం తిన్నారు. రుచికరమైన, నాణ్యతతో కూడిన, పోషక విలువలు కలిగిన బ్రేక్ఫాస్ట్ విద్యార్థులకు అందించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అలుగు మరమ్మతు చేయలే

డబుల్ బెడ్ రూములు ఇవ్వలే

ఎమ్మెల్యేపై రైతుల, ప్రజలు ఆగ్రహం

నవతెలంగాణ-రామారెడ్డి


ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న రైతులు, స్థానికులు

మండలంలోని రామారెడ్డి, ఇస్సన్న పల్లి, గొల్లపల్లి, పోసానిపేట్, రంగంపేట, కన్నాపూర్, గోకుల్ తాండ తో పాటు ఉప్పలవాయిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రారంభించారు. రామారెడ్డి రంగ చెరువు అలుగు తెగిపోవడంతో, ఇప్పటివరకు మరమ్మత్తు నిర్వహించలేదని, డబుల్ బెడ్ రూమ్లు అందించలేరని రైతులు,ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసన్న పల్లి, రామారెడ్డి లో విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీంద్రావు, మండల పార్టీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, మండల రైతు బంధం అధ్యక్షులు నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు

తండాల్లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వర్ని

మండలంలోని పైడిమల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కులకర్ణి సురేష్ బాబా, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీను పైడిమల్ కోకల్ దాస్ తాండ, శ్యాం రావు తాండ గ్రామల్లో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు బాన్సువాడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కాసుల రోహిత్, ఓబీసీ జిల్లా కార్యదర్శి గబ్బర్ సింగ్, బాన్సువాడ మండల అధ్యక్షులు మంత్రి గణేష్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు శనిగరం కిషన్, బీసీసెల్ మండల అధ్యక్షులు నారెడ్ల సాయిలు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు శంషుద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మానిఫెస్టోతో

ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే షాక్

- ఇంటిముందు ఉన్న అభివృద్ధిని.. కంటిముందు ఉన్న అభ్యర్థిని చూడండి
- నక్సలైట్ల బుల్లెట్లకు బెదరని
- దమ్మున్న నాయకుడు బాజిరెడ్డి గోవర్ధన్
- వందపడకల ఆసుపత్రిని ప్రారంభించిన వైద్య

ఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-ధర్పల్లి


మాట్లాడుతున్న హరీశ్‌రావు


వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన

రానున్న ఎన్నకలకు బీఆర్ఎస్ మేనిఫోస్టోతో ప్రతిపక్షాలు దిమ్మతిరిగి మట్టికరుస్తారని, ఆ విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమ పథకాలకోసం ఆలోచనలు చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఆయన ధర్పల్లి మండల కేంద్రంలో 33కోట్ల 15 లక్షలతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్వగ్రామమైన సిరికొండ మండలంలోని చిమన్ పల్లి గ్రామములో నూతనంగా మంజూరు అయిన సిహెచ్ సి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరము పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ,బీజేపీ ల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోతే అధోగతి పాలవుతామని అన్నారు. మోడీకి ఏం తెలుసు ఇక్కడి సమస్యలు.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమనేత ఏ గ్రామము ఎక్కడుంది, అక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయి అన్ని తెలిసిన కేసీఆర్ మనకు ముఖ్యంమంత్రిగా ఉండటం అదృష్టమని అని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాట తప్పరని, కొన్ని సందర్భాల్లో ఆలస్యం కావచ్చు కానీ కాదనేది లేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇచ్చారని, వృద్ధులకు పించన్లు ఇస్తున్నారని, రైతు బంధు, రైతుబీమా ఇస్తున్నట్టు తలెపారు.

మహిళలు గర్భవతులు అయితే అంగన్వాడీల ద్వారా గుడ్లు, పాలు, పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ, ప్రసూతి అయితే కేసీఆర్ కిట్టు, తల్లి బిడ్డలకు డబ్బులు ఇచ్చి ఇంటికి చేరేవరకు చూసుకుంటున్నారని, ఇంతమంచి ముఖ్యమంత్రి దేశంలోనే లేరని అన్నారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టినా మహిళలకే అందిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అందుకే కళ్యణలక్ష్మి,షాదీ ముబారక్,గృహ లక్ష్మి,ఒంటరి మహిళా , కేసీఆర్ కిట్టు,అమ్మవడి లాంటివి అన్ని మహిళలకే అందిస్తూ ఆదుకుంటున్నారు. అందుకే ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్ళిళ్ల కావడం లేదని, దీంతో బాల్య వివాహాలు పూర్తిగా తగ్గాయని అన్నారు.

ఆడబిడ్డలు పై చదువులు చదివేందుకు ప్రత్యేకంగా మహిళా కళాశాలలు ఏర్పాటు చేశారని, మైనారిటీలకు ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ కళాశాలలు ,రెసిడెన్సియల్ తెచ్చారని తెలిపారు. అన్ని విధాలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అందుకే రాష్ట్రంలోని నలుమూలాల ఎక్కడ పోటీ చేసిన గెలిచే సత్తా ఉన్న వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఆ తర్వాత బాజిరెడ్డికే దక్కిందని అన్నారు. అయన బాన్సువాడలో పోటీ చేసినా, ఆర్మూర్‌లో పోటీ చేసిన గెలిచిన వ్యక్తి అని, రూరల్లో రెండవసారి గెలిచారని మూడవ సారి గెలిచి హ్యాట్రిక్ సాధించి ఈప్రాంతాన్ని మరింత అభివృద్ధి సాధించుకో వాలని అన్నారు. ఇప్పుడు కేసీఆర్ కామారెడ్డి కి వస్తున్న మీజిల్లా ముఖ్యమంత్రి జిల్లా ముఖ్యమైన జిల్లాగా మారనుందని మరింత అభివృద్ధి సాధించబోతుందని అన్నారు.


సభకు తరలిస్తున్న ప్రజలు

ఇంటి ముందు ఉన్న అభివృద్ధిని చుడండి, కంటి ముందు ఉన్న అభ్యర్థిని చుడాలని అన్నారు. నక్సలైట్ల బుల్లెట్లను బెదరని దమ్మున్న ధైర్యమున్న గోవన్నను మరోసారి ఆదరించినట్లైతే మనందరినీ కాపాడుతాడని అన్నారు. రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్ధి చేసిన వేక్తి కేసీఆర్ అని అన్నారు. అందుకే రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో నెంబర్ వన్, ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్, ఐటీలో నెంబర్ వన్, విద్య వైద్యంలో నెంబర్ వన్‌గా ఉన్నామని అన్నారు.

అనంతరము రోడ్లు భవనాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అసలు కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదు, కేసీఆర్ లేకుంటే ఇంత అభివృద్ధి జరిగేది కాదని, రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అన్ని విధాలా ఆదుకున్న గొప్ప మనసు ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తన శాఖ ద్వారా రూరల్‌కు ఇప్పటికి సుమారు 2 వందల కోట్లు అందించి అభివృద్ధి చేశామని అయిన గౌరవ ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అడిగిన సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరికి సహకరిస్తానని అన్నారు. అనంతరము మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా మండల కేంద్రంలోను 6 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే మండల కేంద్రంలోని ఊర చెరువులో బోటింగ్ ప్రారంభించారు.

అనంతరము మణ్డలంలోని వాడి గ్రామా సమీపంలో 9 కోట్ల 50 లక్షలతో మంజూరు అయిన బ్రిజ్ ,చెక్ డ్యామ్ పనులకు శంకుస్థాపన చేశారు, కార్యక్రమములో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీ బిబి పాటిల్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, సిపి సత్యనారాయణ, నూడా చేర్మెన్ సంజీవ్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఇడిసిఎమ్మెస్ సాంబారి మోహన్, ధర్పల్లి ,ఇందల్వాయి జెడ్పిటిసిలు బాజిరెడ్డి జగన్, సుమనా రవి రెడ్డి, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్, రాజేరేందర్, మ్యాదరం రాజేందర్ రెడ్డి, కోటపాటి నర్సింలు, మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

- మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ

నవతెలంగాణ-మోపాల్/మాక్లూర్


కుట్టు మిషిన్‌లు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

మండల పరిషత్ ఆఫీస్ ముందు శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపీపీ లతా కన్నిరం, జడ్పిటిసి కమలా నరేష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మైనార్టీ మహిళలకు 20 కుట్టుమిషన్లను మండల కోఆప్షన్ సభ్యుడు అజీమ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. మహిళలు కూడా స్వశక్తి పైన ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్టుమిషన్లను పంపిణీ చేసిందన్నారు. జడ్పిటిసి నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితక్క పోరాటం వల్లనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి సిద్దార్థ, ముత్యం రెడ్డి, భూషణ్, రవి, భరత్ సాయి రెడ్డి, ఎంపీడీవో లింగం నాయక్, ఎంపీఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | అక్టోబర్ 07.2023 | www.navatelangana.com

ఎంపికైన కానిస్టేబుళ్లను సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్



మండలంలోని వివిధ గ్రామాల నుంచి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువతి, యువకులను శుక్రవారం ఎస్ఐ భాస్కరా చారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల కేంద్రం నుంచి 5 గురు యువకులు, ఒక యువతి, కొత్తపల్లి గ్రామం నుంచి 6 గురు యువకులు, రెంజర్ల నుంచి ఒకరు కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఒక్కొక్కరిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపికైన వారికి పలు సూచనలు, జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ ఐ భాస్కరా చారి, ఏఎస్సై సురేష్, హెడ్ కానిస్టేబుల్ అక్తర్, దిగంబర్, కానిస్టేబుల్ సిబ్బంది నవనిత్, ఉద్ధవ్, సాగర్, హోంగార్డు కృష్ణమూర్తి, ముస్కు మోహన్ రెడ్డి, సాజిత్, టి.సాయన్న పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ వచ్చే లోపు జీవన భృతి ఇవ్వాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల కోడ్ వచ్చే లో పే, బీడీ కార్మికులకు అందరికీ 2016రూపాయల జీవన భృతి ఇవ్వాలని, లేకుంటే బీడీ కార్మికులు మంత్రులను, ఎంఎల్ఏలను అడ్డుకోవాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, పిలుపునిచ్చారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్ధిరాములు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో బీడీ పరిశ్రమలో బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి, చటన్, టేకేదార్, మునీమ్ తదితరులకు 2016,రూ,ల జీవన భృతి ఇస్తామని వాగ్దానం చేసి అమలు చేయలేదన్నారు. ఎన్నికల కోడ్ రాక ముందే బీడీ కార్మికుల అందరికి 2016 జీవన భృతి ఇవ్వాలని లేని పక్షంలో గ్రామంలోకి వచ్చే మంత్రులు, ఎంఎల్ఏలను నిలదీసి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టీయూ జిల్లా నాయకులు సయ్యద్, మొర వేణు, జి.గంగాదర్, సాయిబాబా, స్వరూప, జమున, మాధురి, గోరేబీ, స్రవంతి, భారతీ, సరిత, బాలశ్రీ, హేమలత, బాగ్య, సాయమ్మ పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుని విడుదల చేసేంతవరకు నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చంద్రబాబు నాయుడుని విడుదల చేసేంతవరకు నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ అన్నారు. నగరం లో శుక్రవారం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ నిజామాబాద్ నగరంలో ధర్నా చౌక్ వద్ద కొనసాగుతున్న 10వ రోజు రిలే నిరాహారదీక్ష కార్యక్రమం అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రాజస్వామికమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అనుబంధ కమిటీ నాయకులు కోయేడి నర్సింలు, ప్రతాప్ రెడ్డి, అనుబంధ సంఘ అధ్యక్షులు షేక్ ఫెరోస్, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, అంబిక సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో మంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. మైనార్టీ యువకులు,నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం పై మక్కువతో

రూ.20 లక్షల ప్యాకేజీ వదులుకున్న యువకుడు

- కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అరవింద్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాస కొత్తూర్ గ్రామానికి చెందిన రాజుల అరవింద్ ఇటీవల వెల్లడించిన కానిస్టేబుల్స్ ఫలితాల్లో కొలువు సాధించాడు. అయితే అరవింద్ తనకు ప్రభుత్వ ఉద్యోగం పై ఉన్న మక్కువతో తాను ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదులుకున్నాడు. ఎంటెక్ చదివి ప్రస్తుతం బెంగుళూర్ లో సంవత్సరానికి రూ.20 లక్షల ప్యాకేజీతో డిజైన్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.ఉద్యోగంలో కొనసాగుతూనే పట్టు వదలకుండా కానిస్టేబుల్ జాబ్ సాధించడం ద్వారా మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాడు. గ్రామంలో కానిస్టేబుల్ కొలువు సాధించిన మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.... తల్లి దండ్రులు వ్యవసాయ పనులు చేసి నన్ను ఇంత వాడిని చేశారని, తల్లి దండ్రులకు మరింతాగా గౌరవం తెచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపాడు. కాగా అరవింద్ ను శుక్రవారం యింప్యాక్ట్ ఉత్తమ ట్రైనర్ అవార్డ్ గ్రహీతలు ఉట్నూర్ నరేష్, మలవత్ పావని, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందించారు.

రాజుల అరవింద్ సివిల్ కానిస్టేబుల్‌గా కొలువు సాధించగా సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్ పిలిపించి గ్రామ పంచాయతీ వద్ద శాలువాతో సన్మానించి మెమొంటో బహూకరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వసంత్ నాయక్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, మహిళా సంఘాల అధ్యక్షులు ఎండీ మౌలానా, చిన్న హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకిట్లు పంపిణీ

నవతెలంగాణ కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆట వస్తువుల కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పది గ్రామ పంచాయతీలకు గ్రామాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు అవసరమైన క్రీడా కిట్లను అందజేశారు. సర్పంచ్ లకు ఎంపీపీ అధ్యక్షురాలు లూలకు గౌతమి ఆట వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ రెడ్డి, సర్పంచ్‌లు గడ్డం స్వామి, మారు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, మండల కో ఆప్షన్ సభ్యులు అజ్మత్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రెంజల్:మండలంలోని దూపల్లి, రెంజల్, సాటా పూర్, పేపర్ మిల్, కందకుర్తి, తాడు బిలోలి, వీరన్న గుట్ట తండా, కూనేపల్లి, కళ్యాపూర్ గ్రామాలలో సర్పంచులు శనిగరం సాయి రెడ్డి ఎమ్మెస్ రమేష్ కుమార్, వికార్ పాషా హాలియా ఫారుక్ పటేల్, మీర్జా కలీం బేగ్ వెలమల సునీత నరసయ్య, జాదవ్ గణేష్ నాయక్, రొడ్డ విజయా లింగం, కాశం నిరంజని సాయిలు యువతకు క్రీడ పరికరాలను అందజేశారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూమారెడ్డి, దూపల్లి ఉప సర్పంచ్ సాయిలు పాల్గొన్నారు.

ఆర్మూర్:లయన్స్ క్లబ్ అఫ్ నవనాథ పురం అధ్యక్షులు మోహన్ దాస్ ఆధ్వర్యంలో రాం మందిర్ పాఠశాలలో స్థానిక శాసన సభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి శుక్రవారం విద్యార్థులకు నోట్ బుక్స్, క్రీడా వస్తువులు వాలీబాల్స్, రింగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాశన సభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. వీరితో పాటు ప్రధానోపాధ్యాయులు చలం, లయన్స్ క్లబ్ సభ్యులు లోచర్ చంద్రశేఖర్, కొంగి మనోహర్, జ్ఞానీ చావుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కాలినడక

నవతెలంగాణ-నందిపేట్


పాదయాత్రగా వెళ్తున్న నాయకులు

తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ నందిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం నందిపేట్ నుంచి బాసర వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర ప్రారంబానికి ముఖ్య అతిథులుగా నాయకులు పొద్దుటూరి వినయ్ రెడ్డి, గోర్తే రాజేందర్ పాల్గొని నంది గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కాంగ్రెస్ గెలుపును బహుమతిగా ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట ఇంద్రుడు, బైండ్ల ప్రశాంత్, వైఎస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎండి షకిల్ అమీర్ రజక సంఘం భవన నిర్మాణానికి, ఎడపల్లిలోని అంగన్వాడి కేంద్ర భవనాన నిర్మాణానికి భూమి పూజతోపాటు ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు. టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, కర్రోళ్ల గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రజక సంఘ భవన నిర్మాణానికి ఎన్నారై ఈజిఎస్ నిధులతో ప్రారంభం చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం కోసం అల్పాహారం

- అల్పాహార పథకం ప్రారంభించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-విలేకరులు

బోధన్ టౌన్:బోధన్ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పథకాన్ని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ పథకన్ని తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఇడ్లీలను విద్యార్థులకు తినిపించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.

ఆర్మూర్:విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అని , అల్పాహార పథకం చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ఆలోచించి ప్రవేశ పెట్టిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం విద్యార్థులకు మంచి బూస్ట్ నిచ్చి , ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా కాపాడుతుందని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలో రాంమందిర్ పాఠశాలలో శుక్రవారం "ముఖ్యమంత్రి అల్పాహారం పథకం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అల్పాహారంలో నాణ్యత లోపించినా సహించేదిలేదని జీవన్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, అల్తాఫ్ మహేందర్, కౌన్సిలర్లు ఆకుల రాము,, చాలా ప్రసాద్,, గంగా మోహన్ చక్రు, తదితరులు పాల్గొన్నారు.


బోధన్‌లో..


ఆర్మూర్: అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. న్యూ అంబేడ్కర్ భవనం లో గృహ లక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలు శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ...పేదల సొంత ఇంటి కళ సాకరం కోసం గృహ లక్ష్మి పథకం ద్వారా 3 లక్షల రూ. ఆర్ధిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్లాట్ ఉన్న వారు గృహ లక్ష్మి పథకానికి అర్హులు అని తెలిపారు. కార్యక్రమం లో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందు కార్పొరేటర్లు ఖైఖాన్ సుధా మధు, మల్లేష్ యాదవ్, బబ్లు ఖాన్, వెల్డింగ్ నారాయణ, షకీల్ బి ఆర్ ఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

పట్టణ పద్మశాలి కళ్యాణ మండపం భూమి పూజ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల కోట గల్లీ మార్కండేయ మందిరం వద్ద పద్మశాలి కళ్యాణ మండపానికి భూమి పూజ శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. కోటి 50 లక్షలతో పద్మశాలి కళ్యాణ మండపం నిర్మిస్తున్నామని, 25లక్షలతో భక్త మార్కండేయ మందిరాన్ని పున్హ నిర్మాణం చేస్తున్నామని, 20 లక్షలతో పద్మ శాలి శ్మశాన వాటికని నిర్మించామని, కోటి రూపాయలతో పద్మ శాలి వసతి గృహాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. .పద్మ శాలి ఉద్యోగుల సంక్షేమ సంఘానికి 5 లక్షలు మంజూరు చేసామని, పద్మశాలి పాఠశాలకు 5 లక్షలు మంజూరు చేశామని అన్నారు. కార్యక్రమం లో నగర మేయర్ నీతు కిరణ్ , కార్పొరేటర్ లు సిరిగాధ ధర్మపురి, చందుపట్ల వనిత, పద్మశాలి సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు గుజ్జెటి వెంకట నర్సయ్య-ఎనుగందుల మురళి, డికొండ యాదగిరి,పుల్గం హన్మాండ్లు, ఎస్ ఆర్ సత్య పాల్, బిళ్ళ మహేష్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-విలేకరులు



కమ్మర్‌పల్లి:చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

రెంజల్:మండలంలోని నీలా, సాటాపూర్ గ్రామాలలో సర్పంచ్ లలితా రాఘవేందర్, వికార్ పాషా లు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాఘవేందర్ ,గంగాధర్, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి రాణి, సాటాపూర్ లో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూమేష్, సొసైటీ డైరెక్టర్ బుడ్డోళ్ళ సాయిలు, పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కులను శుక్రవారం ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అందజేశారు. 53 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, ఇద్దరికీ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, సర్పంచ్ లు సక్కారం అశోక్, పుప్పల గంగాధర్, మారు శంకర్, నునావత్ లస్కర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాల్కొండ:బాల్కొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద 9 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కులను శుక్రవారం ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జడ్పీటీసీ సభ్యులు దాసరి లావణ్య-వెంకటేష్, సర్పంచ్ భూస సునీత, తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ సంతోష్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్ చేతుల మీదుగా బాల్కొండ, కిసాన్ నగర్,వన్నెల్(బి),చిట్టాపూర్,బోదెపల్లి,నాగపూర్, బస్సాపూర్,ఇత్వార్ పేట్,శ్రీరాంపూర్ 9 గ్రామాలకు చెందిన 65 కల్యాణలక్ష్మీ,5 షాధిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

బతుకమ్మ చీరల పంపిణీ


బోధన్ : సాలూరలో చీరలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, ఎంపీటీసీ

నవతెలంగాణ-విలేకరులు

బోధన్: సాలూర మండలంలో తహశీల్దార్ మమత , ఎంపీటీసీ సవిత మహిళలకు చీరలను శుక్రవారం పంపిణీ చేశారు. ఎరాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ కృష్ణ రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, బాలకృష్ణ, ఐకేపీ సీసీ మణి,గ్రామస్తులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్:మండలంలోని మల్లారం గ్రామంలో గ్రామ సర్పంచ్ చింత కింద నగేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు,గ్రామ సర్పంచ్ నగేష్, పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్ రావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శంకర్, ఉప సర్పంచ్ రవి, గ్రామభారత్ యూత్ అధ్యక్షులు లక్ష్మణ్,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాయడి బాల్ రాజ్, అన్నం రవి, వీడీసీ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.


నిజామాబాద్ రూరల్ : మల్లారంలో..

రెంజల్:రెంజల్ మండలంలో శుక్రవారం నీల, పేపర్ మిల్, వీరన్న గుట్ట, దుపల్లి, తాడి బిలోలి, రెంజల్, బోర్గాం, సాటాపూర్, కందకుర్తి, కళ్యాపూర్, కూనేపల్లి, బాగేపల్లి గ్రామాలలో సర్పంచులు లలితా రాఘవేందర్, హాలియా ఫారూఖ్ పటేల్, బైండ్ల రాజు, శనిగరం సాయి రెడ్డి, వెల్మల సునీత నరసయ్య, ఎమ్మెస్ రమేష్ కుమార్, పార్ధ వాని సాయి రెడ్డి, వికార్ పాషా, మీర్జా కలీం బేగ్, కాశం నిరంజని సాయిలు, రోడ్డ విజయ లింగం, పాముల సాయిలు, గ్రామాలలోని మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు రోజుల్లోపు బతుకమ్మ చీరలు పూర్తి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

కమ్మర్‌పల్లి:మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారంఉప్లూర్, హాస కొత్తూర్, బషీరాబాద్, నాగపూర్ గ్రామాల్లో సర్పంచ్‌లు బతుకమ్మ చీరలను అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి సంవత్సరం ఆడపడుచులకు బతుకమ్మ చీరలను కానుకగా అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్లూర్ లో సర్పంచ్ బద్దం పద్మ చిన్నారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, హాస కొత్తూర్ లో సర్పంచ్ ఏనుగు పద్మారాజేశ్వర్, ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, బషీరాబాద్ లో సర్పంచ్ సక్కారం అశోక్, ఉపసర్పంచ్ విక్రమ్, ఎంపీటీసీ తోట జ్యోతి, నాగపూర్‌లో సర్పంచ్ పాలెపు సాయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బాక సుప్రియ, నాయకులు పాలెపు రవి కిరణ్, మహిళలు పాల్గొన్నారు.

అల్పాహారమే కాదు.. వండే కార్మికుల గురించి ఆలోచించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థులకు అల్పాహారమే కాదు..., వంట వండి పెట్టే కార్మికుల గురించి ఆలోచించండి ముఖ్యమంత్రి సారు అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 17వ రోజు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడుతూ ధర్పల్లికి ఆర్థిక శాఖ మంత్రిహరీష్ రావు వస్తున్నారని ముందస్తుగా ఏఐటీయూసీ నాయకత్వాన్ని మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేశారని అన్నారు. అరెస్టు ను ఖండిస్తున్నాం అని అన్నారు. ప్రభుత్వానికి పేద విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వారికి అల్పాహారం అందించాలని మనస్ఫూర్తిగా అనుకుంటే ముందు వంట వండే మధ్యాహ్న భోజన కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఒక విద్యార్థికి ఐదున్నర రూపాయలు చెల్లించే ప్రభుత్వం అందులోనే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాగి జావా ఏరకంగా పెడతారని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట సామాగ్రిని సరఫరా చేయాలని వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కేరళ ప్రభుత్వం మాదిరిగా రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 22న రిలీజ్ చేసిన బడ్జెట్ నేటికీ వారి ఖాతాల్లో జమ చేయలేదన్నారు. కార్మికులకు బకాయి బిల్లులు, బకాయి వేతనాలు కొత్త మెనూ ఛార్జీలు చెల్లిస్తేనే వంట చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు నాయకులు హనుమాన్లు అనిల్ సత్యనారాయణ సాయిలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కొరకు గత 12 రోజులుగా సమ్మె నిర్వహించటం జరుగుతుంది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ వద్ద ఆశ వర్కర్లు రాస్తారోకో నిర్వహించి సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నినాదాలు చేస్తూ నిరసనను వెలగట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. కరోనా సమయంలో విష జ్వరాలు ప్రబలినప్పుడు హెల్త్ ఎమర్జెన్సీ సమయంలో ఆశావర్కర్లు వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలను అందించారన్నారు. ఆశా వర్కర్ల పైన విపరీతమైన పని భారం పెరగటంతోపాటు పెరుగుతున్న ధరల మూలంగా తమ వేతనాలు సరిపోకపోవడంతో కనీస వేతనం 18వేలు చెల్లించాలని, భద్రత కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలని అనేకమార్లు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నప్పటికీ స్పందించకపోవడంతో సమ్మె నిర్వహించడం జరుగుతుందని. వెంటనే ఆశ వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేయాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు సుకన్య, బలమని, లలిత, షరీఫా తో పాటు పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో ఆశా వర్కర్లు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్.. జిల్లా ఉపాధ్యక్షులు. నాగుల గోవర్ధన్.. ఆశా వర్కర్స్ యూనియన్ మండల జిల్లా నాయకురాలు బాలమణి మాట్లాడుతూ... నిరవధిక సమ్మె చేస్తున్నా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆలోచన చేయడంలేదన్నారు. ప్రభుత్వానికి కార్మికుల సమస్యలు ప్రజల సమస్యల పైన కంటే ఎన్నికలలో వచ్చే ఓట్లు సీట్లపైనే ఎక్కువ ఆలోచన ఉన్నట్టు కనబడుతోందన్నారు. ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇలానే టీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ఉంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధమవుతున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు రమ, మండల కార్యదర్శి పద్మ, మండల కోశాధికారి సౌజన్య, మండల నాయకురాలు అనుపమ పాల్గొన్నారు.



రెంజల్‌లో..రాస్తారోకో చేస్తున్న ఆశాకార్యకర్తలు

రెంజల్:ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెంజల్ కమాన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు లావణ్య, సుజాత, రేవతి, కవితా, శారద, స్రవంతి పావని, అజ్మీర, నాజియా, సావిత్రి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: ఆశాకార్యకర్తలతో ప్రభుత్వం అన్ని రకాల పనులు చేయించుకుంటూ చాలీచాలని వేతనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని, ఈ వేతనాలతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ ప్రశ్నించారు. మండలంలోని బషీరాబాద్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశాల సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందన్నారు. ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనమైన చెల్లించి ఆశాలకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంపేట రవి, నాయకులు పాలేపు నరసయ్య, చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రెంజల్‌లో..రాస్తారోకో చేస్తున్న ఆశాకార్యకర్తలు


కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లాకేంద్రంలో..



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

కాంగ్రెస్‌తో పేదల అభ్యున్నతి



ఇంటింటికీ ప్రచారం చేస్తున్న షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని భవానిపేట గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ గ్రామంలో గడపగడపనకు పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ నాయక్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ నాయకునికి పరామర్శ

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని సీనియర్ నాయకులు ధనూర్ గ్రామ ఉపసర్పంచ్ రుక్మిణిబాయి కుటుంబ సభ్యులు విఠల్రావు ను బి ఆర్ ఎస్ పార్టీ మద్నూర్ మండల యూత్ అధ్యక్షులు సుధాకర్ పటేల్ శుక్రవారం నాడు దన్నూరు గ్రామాన్ని సందర్శించి ఆయనను పరామర్శించారు. విట్టల్ రావు ఏ పార్టీలో పనిచేసిన పేరు ప్రతిష్టలు పొందారని కొనియాడారు. ప్రస్తుతం ఆయన కంటి చూపుతో బాధపడడం ఆయనకు కంటి ఆపరేషన్ చేసుకున్నట్లు తెలిపారు. సీనియర్ నాయకుల్ని పెద్ద ఎక్లార సుధాకర్ పటేల్, అంతాపూర్ శంకర్ పటేల్, వీరితో పాటు ప్రకాష్ పటేల్, శివరాజ్ పటేల్, అదే గ్రామానికి చెందిన శివాజీ పటేల్, దన్నూరు గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాండురంగ పటేల్ పరామర్శించారు.

నేనువస్తా బిడ్డో.. సర్కార్ దవాఖానకు

- కేసీఆర్ హయాంలో వైద్య రంగానికి మహర్దశ
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు
- బిచ్కుందలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-బిచ్కుంద

గతంలో పాలించిన పాలకులు ప్రజలకు వైద్యం అందించడంలో విఫలమయ్యారని అప్పట్లో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలన్న నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని అనేవారని ప్రస్తుతం తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడంతో ప్రజలు నేను వస్తా బిడ్డో సర్కారు దవాఖానకు అంటున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలోని 26 కోట్ల రూపాయలతో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బండయప్ప కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



మాట్లాడుతున్న హరీశ్‌రావు

మాట్లాడుతూ బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో మాతా శిశు సంక్షేమ సేవలు అందడంతో పాటు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సేవలు, ఈ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. దేశంలో డబల్ ఇంజన్ సర్కార్ తీసుకువస్తామంటున్న బిజెపి సర్కార్ మహారాష్ట్రలోని నాందేడ్‌లో సరైన వైద్య సదుపాలు అందక పిల్లలు మృతి చెందారని దీనిని బట్టి బిజెపి సర్కార్ ప్రజల ఆరోగ్య విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏ పార్టీ అర్థమవుతుందన్నారు.

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు కరెంటు వద్దంటున్నాడని మూడు గంటలు కరెంటు సరిపోతుందని అనడం హాస్యస్పదం అన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నం గోడ్డుకారం పల్సటి పప్పుతో భోజనం పెట్టే వారిని ప్రస్తుతం మమకారంతో విద్యార్థులకు పోషకాహారంతో కూడిన భోజనం అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెక్ డాములు నిర్మించి చెరువుల మరమ్మతులు చేపట్టి రైతుబంధు రైతు బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేసి రైతులను ఆదుకున్నార న్నారు. జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో 30 పడకల ఆస్పత్రులతో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని రాబోవు కాలంలో పక్క రాష్ట్రాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్య సేవలు పొందుతారని అన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు ధన్యవాదాలు

జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే

బిచ్కుంద మండల కేంద్రంలోని 30 పడకల సిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రికి 26 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. గతంలో పాలించిన పాలకుల అశ్రద్ధతో జుక్కల్ నియోజకవర్గంలో వైద్య సేవలు ప్రజలకు అరకొరగా అందేవనీ ప్రస్తుతం జుక్కల్ నియోజకవర్గం లోని ప్రతి మండలంలో ముప్పై పడకల ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. గతంలో 200 గ్రామాలకు గాను 100 గ్రామాలకు బీటి రోడ్లు ఉండేవి కావని ప్రస్తుతం మిగిలిన 100 గ్రామాలకు బీటీ రోడ్లు పూర్తి అయ్యాయని అన్నారు. గతంలో జుక్కల్ నియోజకవర్గం ప్రజలు వైద్య సేవలు కోసం పక్క రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్ర నిజామాబాద్ కు వెళ్లేవారని ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ కావడతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఇక్కడే అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ శోభా రాజు, ఎంపీపీ అశోక్ పటేల్, జెడ్పిటిసి భారతి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, జుక్కల్ నియోజకవర్గం ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మా గోడు వినండి..

- మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేసిన ఆశాలు



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

నవతెలంగాణ-బిచ్కుంద

తమ డిమాండ్‌లు పరిష్కరించాలని, జాబ్ చార్ట్ విడుదల చేసి ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని ఆశాలు కోరారు. బిచ్కుందలో మంత్రి పర్యటన నేపథ్యంలో హరీశ్‌రావును కలిసేందుకు ఆశాలు పెద్దఎత్తున తరలివచ్చారు. పోలీసులు అడ్డుకోవడంతో నిరాశకు గురైయ్యారు. ఇద్దరికి అవకాశం ఇవ్వడంతో వారు వెళ్లి మంత్రికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య కార్యకర్తలు, సర్వ శిక్ష ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని వినతిపత్రం సమర్పించారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు శిశువు సంక్షేమ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకోవడంతో పోలీసులు వారిని అదుపులో తీసుకొని ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించి మిగతా వారిని అక్కడి నుండి వెళ్ళగొట్టారు. దీంతో తమ గోడు మంత్రి గారికి విన్నవించడానికి వచ్చినవారు తీవ్ర నిరాశతో వెని తిరిగారు. తమ సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు విన్నవించడానికి కూడా పోలీసులు అనుమతించకపోవడంతో వారు తీవ్ర నిరాశకు గురయ్యారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్/రామారెడ్డి

మండలంలోని కత్తల్‌వాడి గ్రామంలో గ్రామ సర్పంచ్ రుక్మిని బాయి చేతుల మీదుగా గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలను గ్రామస్తులతో కలిసి పంపిణీ చేశారు. సర్పంచ్ రుక్మినిబాయి మాట్లాడుతు మహిళలకు చీరల పంపిణి బతుకమ్మ పండుగ వేళ ఎంతో గౌరవ సూచికగా ఉంటుందని అన్నారు. ప్రతి యేటా బతుకమ్మ పండగను గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, మహిళలు , కాంగ్రెస్ యువనాయకుడు నాగ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని అన్నారం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయాలకు బతుకమ్మ పండగ నిదర్శనమని, తీరొక్క పువ్వులు సమకూర్చి ఆడపడుచులు నిర్వహించే పండగే బతుకమ్మ పండుగ అని అన్నారు. పండుగను గౌరవించి ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌ఉద్యోగం పొందిన యువకులకు సన్మానం



యువకులను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోలీస్ శాఖ ఉద్యోగుల భర్తీలో మద్నూర్ మండలంలో కొలువుల సాధించిన యువకులకు మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొలువుల సాధించిన యువకులందరికీ శాలువలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేసినా యువకులంతా పట్టుదలతో కొలువుల సాధించాలని కొనియాడారు. మద్నూర్ మండలంలో పలువురు యువకులు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా కొలువులు సాధించినందుకు ఆయన ప్రత్యేకంగా యువకులకు అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొలువలు పొందిన యువకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు చిత్రం బహుకరణ

నవతెలంగాణ-మద్నూర్

బిచ్కుందలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు ఆయన చిత్రాన్ని ఆకుతో గీసి మంత్రి హరీష్ రావుకు కళాకారుడు బాలు గిఫ్టుగా అందజేశారు. ఆకులో చిత్రాన్ని తీసి గిఫ్టుగా అందించిన కళాకారుడు బాలును మంత్రి అభినందించారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని కన్నాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామ ముదిరాజ్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ముదిరాజ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గ్యార బోయిన విట్టల్, ఉపాధ్యక్షులుగా వెలుపుల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా జింక వెంకటి, కోశాధికారులుగా తలారి ప్రశాంత్, సలహాదారులు నిజన సాయిలు, రవిని ఎన్నుకున్నారు.

పంచాయతీకి క్రీడాకిట్లు పంపిణీ

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ యాదగిరి సమక్షంలో గ్రామపంచాయతీకి కేసీఆర్ క్రీడా కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను కెసిఆర్ క్రీడా కిట్టు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ప్రశాంత్, బి ఆర్ ఎస్ నాయకులు బిక్కాజి భూంరావ్, బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాణిక్యం యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న పోరాటపటిమతో ముందుకు సాగుదాం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని రాంచంద్ర పల్లి గ్రామ శివారులోని ఒడ్డెర కాలనీలో, మామిడిపల్లి గ్రామాల్లో ఒడ్డే ఓబన్న వర్ధంతి ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలా వేసి నివాళు అర్పించారు. అనంతరం ఒడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇ.సాయిలు మాట్లాడుతూ ఒడ్డే ఒబాన్న స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఒబాన్నపోరాట పటిమతో ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిధారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముద్దంగుల రమేష్, కంది సాయిలు, కంది ఎల్లయ్య, బొదసు ఎల్లయ్య, రములు,దారంగుల సిదు, పల్లపు నర్సయ్య, దాదపు 25 సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం



డార్మెటరీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గిరిజన విద్యార్థుల అభివృద్ధి కి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని గిరిజనుల తల్లిదండ్రులు విద్యార్థులు సమాజంలో ఆత్మ గౌరవంగా బతకాలని గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల గురుకుల కళాశాల లో రూ 5 కోట్లతో నూతన భవనం డార్మెటరీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యావంతులై విద్యార్థులు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి ఉషా గౌడ్, ఎంపీపీ మాధవి, కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్, నాయకులు నునుగొండ శ్రీనివాస్, రీజనల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మౌనిక, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ప్రియ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకునికి మంత్రి సన్మానం



హనుమాన్లుని సన్మానిస్తున్న మంత్రి

నవతెలంగాణ-మద్నూర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన నాటి నుండి తెలంగాణ ఉద్యమకారునిగా మద్నూర్ మండలంలో పనిచేస్తూ వస్తున్న తూమువార్ హనుమాన్లు మేస్త్రికి శుక్రవారం నాడు బిచ్కుంద మండల కేంద్రంలో ఆరోగ్య శాఖ ఆర్థిక శాఖ మాత్యులు హరీష్ రావు సన్మానంతో సంతోషపరిచారు. బిచ్కుంద బహిరంగ సభలో మంత్రి ఉద్యమకారునిగా మేస్త్రి హనుమాన్లు పేరును తెలిపిన ఆయనకు ఉన్నత పదవులు అందించడంలో బిఆర్ఎస్ పార్టీ చిన్న చూపే చూస్తుందని మద్నూర్ మండల ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది.

కురుమ యువ చైతన్య సమితి కమిటీలు ఎన్నిక



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల పరిధిలోని జల్దిపల్లి బోనాల్ గ్రామ లలో శుక్రవారం కురుమ యువ చైతన్య సమితి కమిటీలను కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మామిడి సంజీవ్ కురుమ ఆధ్వర్యంలో స్థానిక కురుమ సంఘ భవనం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు ఉద్దించి మాట్లాడుతూ కురుమ కులస్తులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా విద్య పరంగా ముందుండాలని ఆయన సూచించారు. హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. అనంతరం జల్దిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యాద అంజయ్య ఉపాధ్యక్షులుగా శివరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిలు కోశాధికారిగా అంజయ్య బోనాల గ్రామ కమిటీ అధ్యక్షులుగా సాయిలు ఉపాధ్యక్షులుగా హనుమంతు తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల మహేష్, లింగంపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొకిరె సంజీవ్, కార్యదర్శి చెట్కురి నవీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు బ్రేక్

- తుది మెరిట్ జాబితాలో మాయాజాలం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఉపాధ్యాయ బదిలీల తుది జాబితాలో తప్పులు జరిగినట్టు, చేసినట్టు అభ్యర్థులు వాపోతున్నారు. ఇంతకుముందు జరిగిన తప్పుడు తడకలో ఉపాధ్యాయులకు 4వ తారీఖు వరకు అవకాశం ఇచ్చారు. ఏమైనా తప్పులు సరిచేసుకోవాలనుకుంటే 4వ తారీఖు లోపల డీఈఓ ఆఫీస్ లో అప్పీలు చేసుకున్నట్లయితే ఆ సంబంధించిన శాఖను శంకర్ భవన్ కి మార్చారు. బుధవారం నాటికి శంకర్ భవన్‌లో ఎవరైనా అభ్యర్థులు పాయింట్స్ విషయంలో గాని, స్పౌజ్ విషయంలో గాని, డీఎస్సీ మార్క్స్ విషయం లో గాని, ర్యాంక్ విషయంలో గాని ఏమైనా అప్పీలు చేసుకోవాలనుకుంటే శంకర్ భవన్‌కు వచ్చి అప్పిలు చేసుకున్నారు. చివరి తేదీ నాలుగో తారీఖు బుధవారం నాటికి ఉంది అప్పీలు చేసుకున్న వారి డేటాను సైట్ ఓపెన్ ఓపెన్ ఉండటం వలన శంకర్ భవన్ స్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్స్ ఎంట్రీ చేశారు. తర్వాత తుది ఉపాధ్యాయ బదిలీల తుది జాబితా అధికారికంగా ఈరోజు శుక్రవారం విడుదల చేయడం జరిగింది. దానిలో కొందరి డాటాను గోప్యంగా ఉంచి డీఎస్సీ ర్యాంకును సున్నాగానే ఉంచి కొందరి అభ్యర్థుల నంబర్లను పైకి తీసుకెళ్లారు. దాదాపుగా సుమారుగా ఒక వంద నంబర్లను మీదికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంట్లో ఉపాధ్యాయ సంఘాల హస్తము ఉందా? లేదా కింది స్థాయి ఉద్యోగులకు ముడుపులు ముట్టాయా? లేదా జిల్లా విద్యా శాఖ అధికారికి తెలిసే జరిగిందా తెలియక జరిగిందా పలు అనుమానాలకు దారి తీస్తుంది. విద్యాశాఖ ఉద్యోగులను సంప్రదించాకా ఇది రాష్ట్ర ఆఫీస్ నుండి వచ్చిందని ఇక్కడ మేము చేసింది ఏమీ లేదని అటువంటిది ఏమీ జరగదని జరుగుతే పొరపాటు జరిగి ఉండొచ్చని బదిలిస్తున్నారు. మొత్తానికి మాత్రం తప్పులతో ఉపాధ్యాయుల బదిలీ తుది జాబితా విడుదల చేశారు. ఈ జాబితా తర్వాత సరి చేసుకోవడానికి ఎటువంటి అవకాశం లేక ఉపాధ్యాయ అభ్యర్థులు లబోదిబోమంటున్నారు. మాకంటే కింద ఉన్న అభ్యర్థులు పైకి ఎలా వెళ్లారని ప్రశ్నిస్తున్నారు. కానీ వెబ్ ఆప్షన్స్ మాత్రం శు క్రవారం, శనివారం 6 7 తేదీలలో పెట్టుకోవాల్సి ఉంది. ఏడవ తారీఖున ఎడిట్ ఆప్షన్ ఉంది. 8వ తారీఖున ఉపాధ్యాయులకు అధికారికంగా తుది ప్రాంతాల కేటాయించ నున్నారు. కావున ఎటువంటి అవకాశం లేకపోవడం వలన కావాలనే ఇటువంటి తప్పులను చేసినట్లు సమాచారం. కానీ చివరకు ఉపాధ్యాయ సంఘాల ప్రమేయం వలన బదిలీలకు బ్రేక్ ఏర్పడింది ప్రమోషన్స్ వచ్చాకే బదిలీలు జరుగుతాయని ఎలక్షన్ కోడ్ వచ్చిన ఇబ్బంది లేదని ఇది ప్రాసెస్‌లో ఉంది. కాబట్టి ఎలక్షన్ కోడ్ వచ్చినా కూడా ఇబ్బంది లేకుండా ప్రమోషన్స్ తర్వాత బదిలీలు జరుగుతాయని ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు తెలుపుతున్నారు. దీనివలన ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం బ్రేక్‌ఫాస్ట్‌తో విద్యార్థులకు మరింత పౌష్టికం

ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-పిట్లం



విద్యార్థులతో కలిసి టిఫిన్ భుజిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

విద్యార్థుల ఆరోగ్యపరమైన సమస్యల నివారణకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం దోహదపడుతుందని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందనుందని అన్నారు. శుక్రవారం జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల కేంద్రంలోగల బోయివాడ ప్రాథమిక పాఠశాలలో జిల్లా పరిషత్ చైర్మన్ దఫెదర్ శోభ, కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో అల్పాహార పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు అల్పాహారం తీసుకోకుండానే మధ్యాహ్నం వరకు ఆకలితో అలమటించిడం వల్ల నీరసించి అనారోగ్యపరమైన సమస్యలతో చదువుపై అంతగా దృష్టి పెట్టలేకపోతున్నందున, ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసి పథకాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. రోజు ఒక వెరైటీ చొప్పున మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఇడ్లీ , పూరి, కిచిడి , వంటివి రోజు అల్పాహారంగా అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థుకు కోసం వండిన అల్పాహారాన్ని వారికి వడ్డించి వారితో మమేకమై ఆప్యాయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు , అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , సింగిల్ విండో చైర్మన్లు , పార్టీ సీనియర్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ఎక్కడికక్కడ అరెస్టులు

నవతెలంగాణ-మద్నూర్/సదాశివనగర్/రాజంపేట్

బిచ్కుంద మండల కేంద్రానికి శుక్రవారం నాడు వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు రాకతో ముందస్తుగా బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మద్నూర్ మండలానికి చెందిన బిజెపి మండల పార్టీ అధ్యక్షునితో పాటు బిచ్కుంద కు చెందిన ముఖ్య నాయకున్ని అరెస్టు చేసి మద్నూర్ గ్రామ శివారు పరిధిలోని కోళ్ల ఫారంలో బంధించారు. ఆ కోళ్ల ఫారానికి బేడీలు వేశారు. పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమైయ్యాయి.

కాంగ్రెస్ నాయకులు అరెస్టు

సదాశివనగర్ : బిచ్కుందలో మంత్రి హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో పలువురి కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ముందస్తు అరెస్టులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎక్కడో బిచ్కుంద పర్యటన ఉంటే సదాశివనగర్‌లో అరెస్టు చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అంటే వణుకు పుడుతుందని అన్నారు.

రాజంపేట్ : మండలం కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యాదవ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పోలీసులు గురువారం అర్ధరాత్రి రాజంపేట మండల కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన వారు మండల యువత అధ్యక్షులు అంకం కృష్ణ రావు, పట్టణ అధ్యక్షులు రంగ గంగాధర్ గౌడ్, పట్టణ యువత అధ్యక్షులు మీర్ షాదుల్,బీసీ సెల్ అధ్యక్షులు టి సిద్దిరాములు, ఎస్ఎస్సిఐ మండల శాఖ అధ్యక్షులు షేక్ జమీల్,మైనార్టీ నాయకులు అప్సర అలీ, అల్తాఫ్, మీరు వజిత్ అలీ, బోయిన రమేష్ తదితరులను అరెస్ట్ చేశారు.

ఆక్రమణకు.. అడ్డుకట్ట

- మూకుమ్మడిగా గొడ్డలి, కొడువలితో కదలిన 1100 కుటుంబాలు
- అక్రమంగా కబ్జా చేసిన భూములకు హద్దులు తొలగింపు





కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలంలో హద్దులను తొలగిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నందిపేట్

ప్రభుత్వ భూమి అంటే ఎవరికైనా అలసే ఎందుకంటే అడిగే వారు ఎవరూ ఉండరని ఈజీగా కబ్జా చేస్తుంటారు. అచ్చం అదే రీతిగా మండలంలోని వెల్మల్ గ్రామంలో ఓ వర్గానికి చెందిన వ్యక్తులు సుమారుగా 50 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి కబ్జాకు పాల్పడ్డారు. దీనిపై ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో శుక్రవారం గ్రామస్తులంతా కలిసికట్టుగా ఇంటికొకరు చొప్పున కదలి గొడ్డలి, కొడవళ్లతో కంచెలను, హైడర్లను పిచ్చిమొక్కలను తొలగించారు. కోట్లు విలువ చేసే సర్కారు భూమి పరుల పాలవుతున్న సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడంతో ఆందోళన కలిగిస్తుంది.

50 కరాలు కబ్జా

ఊరి శివారులో 928/1 4 ఎకరాల 18 గుంటల భూమిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకై కేటాయించారు. గతంలో ఎమ్మెల్యే ఆ స్థలానికి భూమి పూజ కూడా చేశాడు. దాన్ని అనుకోని ఉన్న మున్నూరు కాపు వారు కబ్జాకు గురిచేసి కంచెను చుట్టారు. దీంతో పాటు 928/2 లో 4 ఎకరాలు, 975/1లో 4 ఎకరాలు ఆక్రమణకు గురైందని స్థానికులు చెబుతున్నారు. దేవుడు చెరువులో సుమారు సింహభాగం అక్రమంగా కబ్జా చేశారన్నారు. గంగి చెరువులో సుమారు 20 ఎకరాల్లో భూ కబ్జాదారులు ఆక్రమణకు పాల్పడినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పిల్లిగుట్ట చుట్టూ ఉన్న 5 ఎకరాల భూమిని ఆక్రమించారన్నారు. నిజం సాగర్ కెనాల్ వైపు ఇరువైపులా ఉన్న భూమిని యదేచ్ఛగా కబ్జా చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు . ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు ఇప్పటికైనా స్పందించి కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు.

మా దృష్టికి రాలేదు.



పి. ఆనంద్ కుమార్ .తహసిల్దార్

వెల్మల్ గ్రామంలో కబ్జాకు గురైన సంఘటన మా దృష్టికి రాలేదన్నారు. కబ్జాకు గురైన విషయం వాస్తవం అయితే వెంటనే విచారణ జరుపుతాం .ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ చెప్పారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

మండల పశు వైద్య అధికారి డాక్టర్ గౌతమ్

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని రైతులకు కేసిసి లోన్స్ (కిసాన్ క్రెడిట్ కార్డు లోన్స్) పశువైద్య , పశు సంవర్థక శాఖ తం్ఫున ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు (పశు పోషణ, వైద్య అవసరాల కోసం) బ్యాంకు ద్వారా రూ లక్షా 60వేల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుం దనీ మండల పశు వైద్యాధికారి డాక్టర్ గౌతమ్ తెలిపారు. మండల పశువైద్య కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని, కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9866866110నెంబర్‌కు పశువైద్య కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్ఎం

నవతెలంగాణ-ఏర్గట్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణ చారి ఏర్గట్ల ప్రాథమిక పాఠశాల, భీంనగర్ పాఠశాలలను సందర్శించారు. హెచ్ఎం లకు పలు సూచనలు అందించారు. విద్యార్థుల ఫేస్ రికగ్నేషన్, అటెండెన్స్ విధిగా నిర్వహించాలని కోరారు. మిడ్ డే మీల్స్ గురించి అడిగితెలుసుకున్నారు. కొత్తగా వచ్చిన హెచ్ఎం కృష్ణ చారిని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఇందులో హెచ్ఎం బాలయ్య, ఉపాధ్యాయులు ఈ.గణేష్, లక్ష్మీ ప్రసన్న, వనిత, సీఆర్పీ గంగాప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న హెచ్ఎం కృష్ణ

బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా శ్రీలత



జిల్లా అధ్యక్షురాలిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నల్లగంటి శ్రీలతను నియమించినట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ శుక్రవారం తెలిపారు. ఏడు సంవత్సరాలనుండి పని చేస్తు బీసీ ఉద్యమంలో చురకైన పాత్ర వహిస్తున్న శ్రీలత మహిళా విభాగం జిల్లా అధ్యక్షులుగ నియామకం కావడం చాలా సంతోషం అని అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తాను ముందుకు కొనసాగుతానని జిల్లా అధ్యక్షులుగ నూతనంగ నియామకం అయిన శ్రీలత అన్నారు. శ్రీలత ఆధ్వర్యంలో బీసీ మహిళల అభ్యున్నతి జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో ధర్మనం దేవేందర్, నారాయణ రావు నాని, కొయ్యాడ శంకర్, కోడూరి స్వామి, లక్ష్మణ్ గౌడ్, రమణ స్వామి, శోభ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలతో అనుమతి పొందిన స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తప్పుడు డాక్యుమెంట్స్ పెట్టి ఒక సంవత్సరం పర్మిషన్ పొందిన నిజామాబాద్ నగరంలోని నారాయణ హైస్కూల్ గుర్తింపును రద్దు చేయాలని పిడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో 2023 లో వెలసిన నారాయణ హైస్కూల్ తప్పుడు దొంగ సర్టిఫికెట్లతో సంవత్సరం అనుమతి తీసుకున్నారని అన్నారు. నిజామాబాద్‌లో డొనేషన్ తీసుకొని అడ్మిషన్స్ ఇచ్చారని, జిల్లాలోని అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పరీక్షల పేరిట ఫీజులు విపరీతంగా వసూలు చేస్తున్నారని, స్కూలుకు పార్కింగ్ గ్రౌండ్ ఫైర్ సేఫ్టీలు లేవని, హైదరాబాద్ టీచర్స్ అని విద్యార్థులను మభ్యపెట్టి క్వాలిఫికేషన్ లేని లోకల్ టీచర్స్‌తో నడిపిస్తున్నారని అన్నారు. అందులో పని చేసే వర్కర్స్‌కు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేదని, సాయంత్రం 8 గంటల వరకు క్లాసులు నడుపుతున్నారని, తప్పుడు డాక్యుమెంట్స్‌తో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నారాయణ హై స్కూల్ పర్మిషన్లు రద్దు చేయాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు దేవిక, విజయ్, వివేక్, వంశీ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలి

- **జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సామాజిక ఆసుపత్రి డిచ్‌పల్లిలో జరిగిన సమావేశంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ చర్యలను చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్. తుకారాం రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మారుతున్న సీజన్ కాలంలో మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. కావున దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలిపారు. ఏడిస్ ఈజిప్టి అనే దోమ వలన డెంగ్యూ వ్యాధి ప్రబలుతుందని వివరించారు. ఈ దోమ పగటిపూట మాత్రమే కొడుతుంది ఇది మంచి నీటిలో పెరుగుతుంది కావున అందరూ ఇంటి చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి మరియు మీ ఇంట్లోని పూల కుండీలు, వాడి వడేసిన కొబ్బరి చిప్పలు, పాత కూలర్లు వాటిలో నీరునిలువ ఉన్నట్లయితే నీటిని తొలగించి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని చేపట్టే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, ఆరోగ్య పర్యవేశకులు అక్బర్ అలీ, ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్ఎచ్‌పి లు పాల్గొన్నారు.

ఈసీ తీర్మానాలు అమలు చేయాలి

- **యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి**
- **వీసీ, రిజిస్ట్రార్‌ల దిష్టి బొమ్మ దహనం**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీ లో ఈసీ తీర్మానాలు అమలు చేయాలని, యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ ముందు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం వీసీ, రిజిస్ట్రార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్ష,కార్యదర్శులు వి.సంతోష్, జయంతి మాట్లాడుతూ ఈసీ తీర్మానాలు ఇప్పటి వరకు అమలు చేయలేదని, కోట్ల రూపాయలు రికవరీ చేయటం లో ఇంచార్జ్ వీసీ, రిజిస్ట్రార్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అవినీతి వీసీకి సహకరించిన ప్రొఫెసర్లను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని, అక్రమ పిహెచ్‌డిలపై వేసిన కమిటీల రిపోర్ట్ ను బహిర్గతం చేసి రద్దు చేయాలని అన్నారు. అక్రమంగా టీయూలో కాజేసిన ధనాన్ని రికవరీ చేసి యూనివర్సిటీ అభివృద్ధికి వాడాలని, యూనివర్సిటీకి మంజూరైన గర్ల్స్ హాస్టల్ నిర్మాణం ప్రారంభించాలని తెలిపారు. యూనివర్సిటీలో స్పోర్ట్స్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, స్పోర్ట్స్ పరికరాలు తీసుకురావాలని, హెల్త్ కేర్‌లో మెడిసిన్స్ తీసుకురావాలని టీయూలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శివ సాయి, రవీందర్ ,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

557 క్రీడాకిట్లు పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, ప్రతి క్రీడా ప్రాంగణానికి క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 526 క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి. ఇప్పటివరకు 557 కిట్టులను పంపిణీ చేశారు. వ క్రికెట్ బ్యాట్ నంబర్ 5 కాశ్మీర్ విల్లో , ఫుల్ సైజ్ క్రికెట్ బ్యాట్ కాశ్మీరీ ఒక్కొక్కటిగా అందించారు. బ్యాటింగ్ చేసేవారికి బ్యాటింగ్ గ్లౌజులు రెండు జతలు, కళ్ళకు రెండు జతల ప్యాడ్లు, వికెట్ కీపర్ కు ఒక్క జత గ్లౌజులు, కాళ్లకు ఒక జత ప్యాడ్ లు, స్టాంప్ సెట్లు రెండు, అబ్డామినల్ గాడ్స్ రెండు జతలు, ఆర్మ్ గాడ్స్ రెండు, క్రికెట్ బాల్స్ 6, తిగ్ ప్యాడ్స్ నాలుగు, క్రికెట్ కిట్ బ్యాగ్ ఒకటి అందజేశారు. వాలీబాల్ క్రీడాకారులకు వాలిబాల్ సింథటిక్ నాలుగు, వాలీబాల్ నెట్ లు రెండు, సైకిల్ పంపు ఒకటి, జిమ్ పరికరాలు 2.5 కేజీల డంబుల్స్, 5కేజీల డంబుల్స్, 7.5 కేజీల డంబుల్స్ 3 సెట్ లు, టెన్నికాయిట్ రింగులు 6, స్కిప్పింగ్ రూప్ లు 4, స్టాప్- గో వాచ్ ఒకటి, ప్లాస్టిక్ విజిల్స్ 3, మెజర్మెంట్ టైప్ ఒకటి, వీటన్నింటికీ కలిపి ఒక దగ్గర సమకూర్చుటకు ఒక కీట్ బ్యాగ్ తో కలుపుకుని ప్రతి క్రీడా ప్రాంగణానికి ఒక టీ షర్ట్ లు (75 టీ షర్ట్) కాటన్ పంపిణీ చేయడం జరిగిందని జిల్లా క్రీడా అధికారి ముత్తన్న నవతెలంగాణ తెలుగు దినపత్రిక కు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు

- **ఎమ్మెల్యే షకీల్ ఆమేర్**

నవతెలంగాణ - బోధన్

ప్రభుత్వం గ్రామాలకు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని పెంటఖుర్దు, అమ్దాపూర్, ఊట్ పల్లి, ఎరాజ్ పల్లి, రాజీవ్ నగర్ తండా, చిన్నమావంది గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తూ గ్రామపంచాయతీ, పల్లె దవాఖాన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి పల్లె దవాఖాలను నిర్మించిందని అన్నారు. గ్రామ పరిపాలన సక్రమంగా జరగడానికి నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మించిందని తెలిపారు. అనంతరం యువకులకు క్రీడ పరికరాలను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయన వెంట ఎంపీపీ బుద్దె సావిత్రి, జడ్పిటిసి లక్ష్మి, డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, ఏఎంసి వైస్ చైర్మన్ సాలూర షకీల్, సుదర్శన్ సర్పంచ్ కృష్ణ రెడ్డి, మంజుల, ఎంపీటీసీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



పల్లె దవాఖాన భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండల కేంద్రం లోని దేగాం నుండి గోదావరి ఒడ్డు వరకు 4.65 కోట్లతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి శంకు స్థాపన చేశారు. బతుకమ్మ చీరలు, యూత్‌కు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పస్కా నరసయ్య, జెడ్పిటిసి మెట్టు సంతోష్, గ్రామ సర్పంచ్ గడ్డం సరోజ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ అనూష తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేపలు విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో‹ గిద్ద చెరువులో శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ వారి అభివృద్ధి కృషి చేస్తుంద‹ అన్నారు. మత్స్యకారులక‹ వలలు, మోపెడ్ వాహనాలను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించింద‹ పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల పెంపకంతో ఉపాధి పొందాల‹ సూచించారు. కార్యక్రమంలో మాజీ మండల రైతు సమితి అధ్యక్ష‹లు బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మన్ జనార్ధన్, గ్రామస్తులు సురేష్ పటేల్‌పాల్గొన్నారు.



గిద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని సాటాపూర్ గ్రామంలో మండల పంచాయతీ అధికారి గౌస్ ఉద్దీన్, ఆరోగ్యశ్రీ అధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి ముందర నీటి తొట్టిల వద్ద శుభ్రం చేసుకోవాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్ల లాంటివి నీరు నిల్వ ఉండకుండా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు ఎక్కువై ఫైలేరియా, మలేరియా, చికెన్ గున్యా, లాంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఈ వ్యాధులు దరిచేరవని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, ఆరోగ్య కార్యకర్త సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

కొలువులు సాధించి గ్రామానికి వన్నె తెచ్చారు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన ఏడుగురు యువకులు ఒకేసారి పోలీస్ కొలువులు సాధించడం ద్వారా గ్రామానికి వన్నె తెచ్చారని బిజెపి మాజీ మండల అధ్యక్షులు నవత్ రంజిత్ కుమార్ అన్నారు. గ్రామ యువకులు సివిల్, బెటాలియన్, ఫైర్, ఏఆర్ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగాలు సాధించడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలో కానిస్టేబుల్స్ ఉద్యోగాలు సాధించిన ఉట్నూర్ రోహిత్, సుంకరి సూర్యతేజ, నానం సంతోష్, పసుపుల వినీత్, కల్లెడ నవీన్, కాలేవర్ ఆదిత్య, కడమంచి శివాజీ లతోపాటు నాగాపూర్ గ్రామానికి చెందిన బాసకొండ వేణు లను సన్మానించారు. శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఎంతోమంది యువకులు మద్యం, సిగరెట్, గంజాయిలకు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా యువత సన్మార్గంలో నడవాలని కోరారు. గ్రామానికి ఎంతో పేరు తీసుకురావాల్సిన బాధ్యత, భవిష్యత్తు యువతరంపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో చిలివేరి వినోద్, చిలివేరి మహర్షి సమ్మరావు, పోతన్కర్ రాజారాం, కరిపే బాలకిషన్, చింత నంద కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న నాయకులు రంజిత్

మీడియాపై ఆంక్షలు విధించడం హేయమైన చర్య

- **ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు**

నవతెలంగాణ-ఆర్మూర్

మీడియాపై ఆంక్షలు విధించడం హేయమైన చర్యని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ ప్రజల వైపు నిలుస్తున్న పత్రికల యాజమాన్యంపైన దాడులు చేస్తూ ఉపా కేసులు బనాయించిందన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాసౌమ్యాన్ని ఖూని చేయడం తప్పితే ఇంకేమి కాదని అన్నారు. దేశంలో నూతన విద్యా విధానం పేరుతోనే విద్యలో కులవ్యవస్థను మత వ్యవస్థను తీసుకొస్తూ అనేక అల్లకల్లోలాలు సృష్టించడంలో కారణమవుతున్న ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నా... దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. దేశ ప్రజల వైపున నిలబడే మీడియా అంటే ఎందుకు ప్రభుత్వానికి భయమని వారు ప్రశ్నించారు. ప్రజలకు అన్యాయం జరిగితే అక్కడ మీడియా ఉంటుందని, అలా కాకుండా వారిష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పడుతుందని వారు అన్నారు. ఇప్పటికైనా పత్రిక మీడియా వారి పైన పెట్టిన కేసులను ఎత్తివేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోహార్ సింగ్, నాయకులు సురేందర్, ప్రవీణ్, వంశీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి

వడ్డెర హక్కుల సాధనకు ఉద్యమిద్దాం



వడ్డెర ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్

వడ్డెర హక్కుల సాధనకై ప్రతి సభ్యుడు ఉద్యమించాలని వడ్డెర సంఘం నాయకుడు సురేష్ తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎల్ జె ఫంక్షన్ హాల్ లో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా వడ్డెరకు టలస్తులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాటాడుతూ రాష్ట్రంలో వడ్డెర కులస్తులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెర కులాన్ని ఎస్టి జాబితాలో చేర్చాలని, అలాగే వడ్డెర కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వడ్డెరలు చైతన్యవంతులై, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగల్సిన అవసరం ఉందని ఇందుకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో చంద్రం, భాస్కర్, అంజయ్య, రాజు,నరేష్,పులి, కుమార్, రాములు,గణేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వసతి గృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు, దోమల నివారణకు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి అని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది చలి కాలం అయినందున విద్యార్థులకు వసతి గృహాలలో దుప్పట్లు, దోమల నివారణకు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, మెను ప్రకారం నాన్యమైన భోజనం పెట్టే విధంగా చూడాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, విష జ్వరాలు రాకుండా పరిశుభ్రంగా ఉంచే విధంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని బీసీ , ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ శాఖకు, రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన పనులు ప్రగతి విషయమై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ), 15 వ ఆర్థిక సంఘం ద్వారా 2020-21 నుండి 2023-24 వరకు మంజూరు ఐన పనులు త్వరగా పూర్తిచేయించాలని పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గోవింద్, జెడ్పిటీసీ సభ్యులు మోస్ర భాస్కర్ రెడ్డి, చందూర్‌అంబర్ సింగ్, ఆర్మూర్ సంతోష్, నవీపేట్ సవిత, పంచాయతీ రాజ్ శాఖ ఈ.ఈ.లు బావన్న, శంకర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ రాకేష్, రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖ, బి.సీ, యస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ

9 నుండి ఉచిత టైలరింగ్ శిక్షణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మహిళల కు ఉచిత టైలరింగ్(కుట్టు మిషన్), శిక్షణ ఈనెల 9 నుండి ప్రారంభిస్తున్నట్లు ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (అర్ఎస్ఈటిఐ) డిచ్‌పల్లి డైరెక్టర్ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ (కుట్టు మిషన్) 30 రోజుల పాటు ఉచిత శిక్షణ అందజేస్తామని వివరించారు. ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. శిక్షణ కాలంలో నేర్చుకోవడానికి కావాల్సిన మెటీరియల్, బుక్స్ యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు .శిక్షణలో వ్యాపార అభివృద్ధి కి వ్యక్తిత్వ వికాసం సంబంధించిన తరగతులు కూడా నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం అందజేస్తామని వివరించారు. 19 ఏళ్ల నుండి 45 సంవత్సరాల వయసు కలిగి ఉండి నిజామాబాద్ , కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ కృష్ణ తెలిపారు. శిక్షణకు వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్,10 వ తరగతి ధ్రువీకరణ పత్రం , ఐదు ఫోటోలు తెచ్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఏదైనా సమాచారం కోసం ఎస్‌బిఐ శిక్షణా కేంద్రం ఘన్‌పూర్ రోడ్ డిచ్ పల్లి లో 08461 295428 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని కోరారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ - ముప్కాల్

నాగంపేట్ గురడి రెడ్డి కాపు కమ్యూనిటీ హాల్ అదనపు గదుల నిర్మాణానికి రూ.6 లక్షల రూపాయలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయడంతో శుక్రవారం వాటి పనులను ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో సంఘ భవనాలకు నిధులు విడుదల చేస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాశిరెడ్డి రాజవ్వ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మోహన్ రెడ్డి, కె.యం రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగంపేట్ ముత్తెన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు..



నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆలూర్ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

నూతన ఆలూరు మండల కేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు తైక్వాండో క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎన్నిక అయ్యారు. అండర్ 14 విభాగంలో లతీక, ఊహన్ అండర్ 17 విభాగం లో ఎం రాస్మిత, జి భావజ్ఞ పి ఎంపిక కాగా , అండర్ 14 టోర్నమెంట్ వికారాబాద్ జిల్లాలోని తాండూరులో జరగనుంది. అండర్ 17 తైక్వాండో టోర్నమెంట్ నిర్మల్‌లో జరగనున్నాయి. ఎంపికైన క్రీడాకారులను శుక్రవారం గ్రామ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, సర్పచ్ దుమ్మాజి శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ గంగారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో వార్డు మహేష్, ఈవో రాజలింగం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఈశ్వర్, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను సన్మానిస్తున్న ఎస్ఎంసి చైర్మన్

క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

- **వైస్ ఎంపీపీ భూసని అంజయ్య**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి, క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రకరకాల క్రీడా కిట్టు లను అందజేస్తుందని క్రీడాకారులు వాటన్నింటినీ సద్వినియోగం చేసుకుని మంచి ప్రతిభ వంతు క్రీడాకారులుగా ఎదగాలని వైస్ ఎంపీపీ భూసని అంజయ్య అన్నారు.శుక్రవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల వారికి క్రీడా పరికరాలను క్రీడాకారులకు టీ షర్టులను, బతుకమ్మ చీరలను ఎంపిడిఓ రాములు నాయక్‌తో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ భూసని అంజయ్య, ఎంపిడిఓ రాములు నాయక్‌లు మాట్లాడుతూ పల్లె క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని, క్రీడలు నిర్వహించుకోవడానికి కిట్లను ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు. కార్యక్రమంలో తిర్మన్ పల్లి ఎంపిటిసి చింతల దాస్,ఎంపిఓ రాజ్ కాంత్ రావు,సీనియర్ అసిస్టెంట్ సీనియర్ నాయకులు రాజు నాయక్, గణేష్ నాయక్ ,ఏపిఎం సువర్ణ, సిసి ఉదయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ , మహిళలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



క్రీడా కిట్లను అందజేస్తున్న వైస్ ఎంపీపీ భూసని అంజయ్య

కిసాన్‌నగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్ నగర్‌లో గాంధీ విగ్రహం వద్ద హైమాస్ట్ లైట్ పనులను శుక్రవారం జడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్ ప్రారంభించారు. జిల్లా పరిషత్ అభివృద్ధి నిధులు జెడ్పిటిసి కోటా నుండి మంజూరైన లక్షా25వేలతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామములోని పోచమ్మ గుడి వద్ద గ్రామ పంచాయతీ 15వ ఫైనాన్స్ నిధుల నుండి సుమారు లక్ష రూపాయల తో 2500 లీటర్ల మినివాటర్ టాంక్ ను సర్పంచ్ మనెటి తులసి నాగభూషణం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రామరాజు గౌడ్, మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రేణుకాదేవి, బిఆర్ఎస్ నాయకులు దాసరి వెంకటేష్, శరత్, షేక్ రహీమోద్దీన్, స్వామినాథ్, గణేష్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

హ్యాట్రిక్ అడ్డుకునే వాడే లేడు

● ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ పక్కా అని తనను అడ్డుకునే వారే లేరని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సుమారు రూ. 2.75 కోట్ల పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి. అశోక్ కుమార్, ఉప సర్పంచ్ సర్గల అనిత సాయిలు, ఎంపిపి మస్తా ప్రభాకర్, మండల కో ఆప్షన్ మెంబర్ కొక హైమ్మద్, మాజీ మండల అధ్యక్షులు తిరుమల నర్స గౌడ్, మాజీ సొసైటి చైర్మన్ ఎం. రమణ రావు, బిఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాజొద్దిన్, పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మధ్యాహ్న భోజన కార్మికులతో వెట్టి చాకిరి చేయించడం సరికాదు

● సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్‌టౌన్

మధ్యాహ్నం భోజన కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ధర్నాచౌక్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల తొమ్మిదవ రోజు శిబిరానికి హాజరై సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది పది తరగతులకు నిర్వహించటంతో పాటు ఉదయం పూట అల్పాహారాన్ని కూడా అందించాలని శుక్రవారం ప్రారంభించిందన్నారు. పిల్లలకు వండి పెట్టే మధ్యాహ్న భోజన కార్మికుల ఆకలి తీరే విధంగా వేతనాలను చెల్లించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. కేవలం వెయ్యి రూపాయలు ఇచ్చి విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం వండి పెట్టాలంటే ఏ విధంగా కార్మికులు బతకగలుగుతారని ఆయన అన్నారు పైగా ఇటీవల ప్రభుత్వం కార్మికులకు 3000 రూపాయలు వేతనం చెల్లిస్తామని చెప్పి ఆరు నెలలు గడిచినప్పటికీ వాటిని ఇవ్వకుండా ఫ్యూడల్ భావజాలంతో ఉన్న ప్రభుత్వం బానిస చాకిరి చేయించుకోవడానికి అలవాటు పడుతున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా భద్రత కల్పించకుండా బానిసచాకిరీ చేయించుకోవటం సరైనది కాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు చెల్లించి భద్రత కల్పించడంతోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అమలు జరపాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని వంట పాత్రలను సరిపడా ఇవ్వటంతో పాటు సరుకులను, గుడ్లను వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, జిల్లా నాయకులు సుజాత, పర్వవ, రామ్ రెడ్డి ,నరసవ్వ సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.



కంటేశ్వర్... నిజామాబాద్‌లో



బోధన్‌లో...

బోధన్ టౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరితో విద్యార్థులకు నష్టం ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శుక్రవారం 17వ రోజుకు చేరుకుంది. వీరికి ఎస్ ఎఫ్ ఐ మద్దతు తెలిపారు. ఈసదర్భంగా డివిజన్ కార్యదర్శి, మధ్యాహ్న భోజన కార్మికుడు నాగరాజు మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం గత మూడు నెలల బిల్స్ పెండింగ్లో ఉంచడం, గౌరవ వేతనం 3 వేలు ఇప్పటివరకు జీవో అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సమ్మె చేస్తున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడంలేదని అన్నారు. మధ్యాహ్న భోజనం అమలు కాకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు గైర్హాజరు కావడం, బడికి బదులు పనులకు వెళ్లడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈనెల 26నుండి సీఎం బ్రేక్ ఫాస్ట్ పాఠశాలలో అమలు చేయాలంటే వాటిని వండే కార్మికులు ముఖ్యమని, ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో ఉన్న సంగతి మరిచారని అన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్స్, వారి డిమాండ్స్ పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జవహర్ సింగ్, సతీష్, దశరథ్ మరియు మధ్యాహ్న భోజన కార్మికులు రూప, ఉమా, నాగరాజు, సుభద్ర, గంగామణి, ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో డగపగడపకు కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని రాకాసి పేట్ 5 వార్డులో కాంగ్రెస్

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. . రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాషా, చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా హెల్మెట్ల అందజేత గొప్ప విషయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

యువతి యువకుల రక్షణ కోసం ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులే కాకుండా, టూ వీలర్స్ అందరికి హెల్మెట్లు అందించడం చాలా గొప్ప విషయమని ఎంపీపీ అధ్యక్షరాలు లోలపు గౌతమి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద యువతీ యువకులకు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ తో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందించిన హెల్మెట్లను పంపిణీ చేశారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదాల బారిన పడితే రక్షణ కోసం ఉచితంగా హెల్మెట్లను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ హుస్సేన్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, టిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం అహ్మద్ హుస్సేన్, యూత్ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, నాయకులు పాల్గొన్నారు

బతుకమ్మ చీరల పంపిణి



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ నగర కార్పొరేషన్ పరిధిలోని నాలుగవ డివిజన్ మాధవనగర్ పాంగ్రలో శుక్రవారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగళ్ళ శ్రీకాంత్ చౌదరీ, బీసీ విభాగం అధ్యక్షులు మల్లెపూల నరసింహ చారీ, స్థానిక కార్పొరేటర్ ప్రమోద్ బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా ఆడపడుచులకు దసరా కానుకగా చీరలను ఉచితంగా పంపిణి చేస్తుందని అన్నారు. రేషన్ కార్డులో పేరు ఉన్న మహిళలు జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి చీరలను తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ కులకర్ణి, ముత్యాల వినోద్, పోలీస్ సాయన్నరామకృష్ణ, బిఆర్ఎస్వి జిల్లా ఉపాధ్యక్షులు అభిలాష్,మైనారిటీ నాయకుడు అహ్మద్ ఖాన్,మీడియా కన్వీనర్ మల్లెపూల నవీన్,బ్యాంకు కాలనీ మహిళ మండలి అధ్యక్షురాలు శిల్ప,మాధవనగర్ గ్రామ సంఘము అధ్యక్షురాలు సత్యవతి, డ్వాక్రా సి ఏ మాధురి, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. మల్కాపూర్ సర్పంచ్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. జలాల్ పూర్ గ్రామంలోనూ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.


షేక్ బాబు మరణం పీడిత ప్రజలకు తీరని లోటు

నవతెలంగాణ-బోధన్ టౌన్

సిపిఐ బోధన్ నియోజక వర్గ కార్యదర్శి షేక్ బాబు సంస్మరణ సభ పట్టణంలోని పిఆర్‌టీయు భవన్ లో శుక్రవారం రోజున సిపిఐ పార్టీ జిల్లా సమితి నిర్వహించింది. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కౌన్సిలర్ పి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ..షేక్ బాబు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసేవాడని అన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డాడని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాడని గుర్తు చేశారు. షేక్ బాబు మరణం బోధన్ ప్రాంత వామపక్ష ఉద్యమాలకు, పీడిత ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. షేక్ బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేశారు. కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో ఒకరు మృతి

నవతెలంగాణ-మోర్తాడ్



మృతి చెందిన బాలకిషన్

మండలం సుంకెట్ గ్రామానికి చెందిన ఆకుల బాలకిషన్ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో వరి పంట చేనులో బోరు బావి మరమ్మతులు చేస్తున్న సమయంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు తెలిపారు. గొట్టపు బావిలో మోటారు దించుతున్న సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రాత పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ

తెలంగాణ-ఎడపల్లి

ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం పాటుపడేవి స్వచ్ఛంద సంస్థలేనని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పిల్లలకు రాత పుస్తకాలు, బిస్కెట్లను పంపిణీ చేశారు. బాలికలు ఉన్నతలు చదువులు చదివితే తమ కుటుంబాలు బాగుపడతాయి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, విశ్రాంత మున్సిపల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి మాధురి మాధవి బాబు కిరణ్ శంకర్ గౌడ్ రాజు అధ్యాపక బృందం , అధ్యక్ష కార్యదర్శులు మెర్సీ, కదం ప్రకాష్ రావు, సూర్యనారాయణ, రెడ్ క్రాస్ అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, గంగారెడ్డి, మనోజ్, . సిబ్బంది ఉన్నారు.

కేసీసీలోన్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలో రైతులకు కేసీసీ లోన్ 'కిసాన్ క్రెడిట్ కార్డు' లోన్సు పశు వైద్య, పశుసంవర్ధక శాఖ తరుపున అవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు రూ.1,60 వేల రూపాయల రుణం అందిచటం జరుగుతుందని పశు వైద్యాధికారి గౌతమ్ రాజ్ శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవాల్సిన రైతులు మండల పశువైద్య కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇట్టి విషయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఈ కింది 9492101006 ఫోన్ నంబరుకు సంప్రదించాలని సూచించారు.

ఉత్తమ రైతును సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు



రైతును సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన లింగపురం శ్రీనివాస్ 'ఉత్త మ రైతు అవార్డు గ్రహీ తను ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ రైతుగా అవార్డు పొందిన లింగపురం శ్రీనివాస్ వ్యవసాయ రంగంలో మరిన్ని సేవలను అందించాలన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి అవార్డులు పొందుతూ రైతులకు ఆదర్శప్రాయులుగా నిలవలన్నారు. కార్యక్రమంలో ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సెక్రటరీ కట్ట మహేష్, ట్రెజరర్ జక్కుల రాము, సభ్యులు, ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, డైరెక్టర్ నర్సయ్య, రాజేందర్, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు..

ఘనంగా వడ్డే ఓబన్న 176 వ వర్ధంతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోని శుక్రవారం వీరభద్ర కాలనీలో వడ్డే ఓబన్న 176 వర్ధంతి సందర్భంగా పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యార్యంగుల కృష్ణ మాట్లాడుతూ.. తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటిష్ వారి కాలంలో రాయలసీమ ప్రాంతంలో పాలెగాళ్ల పోరాటంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. సైరా నరసింహారెడ్డికి సర్వ సైన్యాధ్యక్షులుగా ఉండి బ్రిటిష్ వారిపై విరోషిత పోరాటం చేశారని అన్నారు. ఆయన పోరాట స్పూర్తితో వడ్డెర వృత్తిదారులు హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ర్యాపని గురుస్వామి, ఒర్సు తిమ్మయ్య, నాయకులు ఆలకుంట నరసింహులు, గంపల ఎంకమ్మ, ఆలకుంట నరసమ్మ పాల్గొన్నారు.

గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి అనుమతులు ఇవ్వాలి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట గౌడ సంఘం భవన నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని బోధన్ శాసనసభ్యులు మొహమ్మద్ షకిల్ అమీర్‌ను గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. త్వరలోనే గౌడ సంఘం భవన నిర్మాణానికి ప్రొసిడింగ్ ఆర్డర్ ఇస్తానని చెప్పారని వారన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు గౌడ్, ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డు పై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామపంచాయతీలో సర్పంచ్ వాణి సాయి రెడ్డి ఉప సర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్ ల సమక్షంలో కిసాన్ క్రెడిట్ కార్డు పై అవగాహన కల్పించారు. పాడి గేదెలు, గొర్రెలు మేకలు, కలిగిన రైతన్నలు బ్యాంకు ద్వారా లక్షా60వేల వరకు రుణాలను తీసుకునే అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, పార్థ రాజు, కాశీముద్దీన్, పోశెట్టి, పాలకవర్గ సభ్యులు నజీముద్దీన్, బాబురావు, పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ నిధుల నుండి వచ్చిన 5లక్షలతో మల్లారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం భవనానికి శుక్రవారం సంఘం అధ్యక్షులు రయడి బాల్ రాజ్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు,గ్రామ సర్పంచ్ నగేష్ పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శంకర్, ఉప సర్పంచ్ రవి, గ్రామభారత్ యూత్ అధ్యక్షులు లక్ష్మణ్,మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి లచ్చం ప్రవీణ్,కోశాధికారి జగదం రవి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పత్రిక స్వేచ్ఛపై కేంద్రం ప్రభుత్వ దాడిని ఖండించండి

● ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పత్రిక స్వేచ్ఛపై కేంద్రం ప్రభుత్వ దాడిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తూ శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజా మాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆలిండియా కమి టీ పిలుపులో భాగంగా నిజామాబాద్ పట్టణ కేంద్రం లో ఖిల్లా చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. దేశంలో మీడియా సంస్థలు సమస్యల పరిష్కారంకోసం కుల, మత, ప్రాంత రాజకీయాలకు అతీతంగా పని చేస్తుంటే అది గిట్టని ప్రభుత్వాలు పత్రిక స్వేచ్ఛను భంగపరుస్తుండటం భాదకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ వైఖరితో న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులతో దాడులకు పాల్పడిన తీరు చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలలో ఒకటైన మీడియా, దాని స్వేచ్ఛ, భావప్రకటన, వాక్ స్వాతంత్రం పై కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉపయోగించుకొని దాడులు చేయడం, పోలీసులతో ఉప లాంటి చట్టాలను జర్నలిస్టులపై పెట్టడం చాలా బాధాకరమని వాపోయారు. ఆర్థిక లావాదేవీల విషయంలో తప్పులు చేస్తున్న బడా బడా పెట్టుబడిదారులను పట్టుకొని శిక్షించకుండా, ప్రశ్నించే పత్రికలను కట్టడి చేయడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు సంతోష్,శివ, సిద్దార్థ్, శశాంక్,దీపక్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విపత్తు సమయాల్లో మెరుగైన సేవలు అందించండి

● ఫైర్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్పందించి నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. అగ్నిమాపక శాఖ వాహనాలు, వరద ప్రమాద సమయాల్లో ఉపయోగించే బోటులు అత్యంత ఆధునీకరణతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేశారని మనోహర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ మనోహర్ రెడ్డి, ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్, ఎంపీపీ లావణ్య లింగాగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, జడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ బూస సునీత, రైతు నాయకులు కోటిపాటి నరసింహనాయుడు, జక్కా రాజేశ్వర్, సొసైటీ చైర్మన్ సూరజ్ రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ వాహబ్, ఆర్డీవో వినోద్, ఎమ్మార్వో శ్రీధర్, ఎంపీడీవో సంతోష్ కుమార్,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వాలి

● ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఏశాల గంగాధర్ నాగుల గోవర్ధన్ అన్నారు. ఈసందర్భంగా ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 ఎన్నికలలో 2018 ఎన్నికలలో గత పది సంవత్సరాలలో బీడీ కార్మికులకు 2016 రూపాయలు జీవన బృతి ఇస్తున్నప్పటికీ కొంతమందికి మాత్రమే వస్తున్నాయి ఇంకా లక్షలాదిమంది బీడీ కార్మికులకు జీవన భృతి రావటం లేదని, వారందరికి కూడా జీవనభృతి ఇవ్వాలన్నారు. బీడీ కార్మికులు ఇంటి ఇల్లు కట్టుకోవడానికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్రము ప్రభుత్వం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వము ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వా లని, 1000 బీడీలకు 450 రూపా యలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకులు కార్మికులు మౌనిక భవిత అంజలి నందిని మానస శృతి లావణ్య సౌందర్య అనుష వైష్ణవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

ప్రజలను మభ్య పెట్టేందుకే బీఆర్ఎస్ పథకాలు

● పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్

నవతెలంగాణ -ఆర్మూర్

పట్టణంలో దళిత బంధు, బిసి బంధు, మైనారిటీ బంధులను బీఆర్ఎస్ బంధులుగా మార్చి రాజకీయంగా లబ్ధి పొందాలని, కానుకల ద్వారా మభ్యపెట్టి మరోసారి నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే మోసం చేయాలని చూస్తున్నారనిఈ సందర్భంగా పి సి సి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని 10 వేలకు పైగా దళిత కుటుంబాలు ఉంటే కేవలం 100 మందికి దళిత బంధు ఇచ్చి, అది కూడ వారి పార్టీ నాయకులు కౌన్సిలర్లు, సర్పంచ్లకు, ఎంపీటీసీలకు లకు ఇచ్చాడని అన్నారు. దళిత బంధు ఇస్తాం అని ఆశ చూపుతూ వారిని వారి వెంట తిప్పుకుంటూ మోసం చేస్తున్నారని తెలిపారు. కొత్తగా క్రికెట్ కిట్లు ఊరికి ఒక్కటి ఇస్తున్నారన్నారని ఎమ్మెల్యే చూపే ఆశకు మోసపోకుండా ఉండాలని అన్నారు.

ఎన్నికల్లో లబ్ది పొందటానికి రైస్ కుక్కర్లు ఛీరలు పంచుతున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, యువతకు ఉద్యోగలు కాని, రైతులకు మద్దత్తు ధర, దళితులకు మూడు ఎకరాలు ఇవ్వడంలో విఫలం అయ్యారన్నారు. దోచుకున్న డబ్బుతో ఇటువంటి కానుకలు ఇచ్చి మరో మభ్య పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలి అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని అన్నారు. సమావేశంలో నాయకులు మీర్ మాజీద్, జిమ్మి రవి, అజ్జు, మందుల పోశెట్టి, అబ్దుల్ ఫాయిమ్, బట్టు శంకర్, మీసాల రవి, బాలకిషన్, పెద్ద పోశెట్టి, సుద్దపల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్